
తాండూరు: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు..


బంట్వారం: కోట్‌పల్లి మండల కేంద్రంలో..


మర్పల్లిలో..


కులకచర్లలో ..

# నిండు నూరేళ్లు జీవించాలి..

- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్‌లు కట్ చేసి ఘనంగా సంబురాలు చేసుకున్న శ్రేణులు
- మొక్కలు నాటారు..రోగులకు పండ్లు పంచారు..
- పలు ఆలయాల్లో పూజలు..

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తాండూరు పట్టణం, తాం డూరు, యాలాల, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో గులాబీ పార్టీ శ్రేణులు కేక్‌లను కట్‌చేసి సేవా కార్యక్రమాలు చేశారు. జిల్లా ఆస్పత్రిలో అల్పాహారంతో పాటు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ కేసీఆర్ సంపూర్ణ ఆయు రారోగ్యాలతో చిరకాలం జీవించాలని ఆకాంక్షించారు. కేసీఆర్ పాలన లోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. మళ్లీ మంచి పాలన రావాలంటే ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు మద్దతు పలుకాలని కోరారు. విద్యార్థులు ఉద్యమ చరిత్రను, కేసీఆర్ శ్రమను మరవరాదని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు విఠల్‌రెడ్డి, విజయలక్ష్మి, రవీందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, దత్తు, మండలం, పట్టణ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రిలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. మండల కేంద్రంలోని పెద్ద గేటు చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు పీరంపల్లి రాజు, కులకచర్ల మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు రాములు గౌడ్, లక్ష్మయ్య, శ్రీశైలం, బాలు గౌడ్, తుల్జానాయక్, కడంపల్లి రఘు, రాజునాయక్, ఆంజనేయులు, తుల సీరాం, వెంకట్‌రాములు, బొం బాయి రాములు పాల్గొన్నారు. కోట్‌పల్లి అంబేద్కర్ చౌరస్తాలో అయా గ్రామాలకు చెందిన మండల స్థాయి నాయకులు కేక్ కట్ చేసి సంబు రాలు జరుపుకున్నారు. బంట్వారం బస్‌స్టాండ్‌లో నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు.


కులకచర్ల : ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ..

కార్యక్రమంలో పార్టీ మండల అధ్య క్షుడు అనిల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, పీఏ సీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. బషీరాబాద్ మండలంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ మాజీ జడ్పీటీసీ ప్రమోదినిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బాపు కేసీఆర్‌ను ప్రజలు ముఖ్యమంత్రిగా మళ్లీ కోరుకుంటున్నారని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మహిళా కన్వీనర్ శకుంతల, మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపీటీసీ సురేష్, నాయకులు రవిందర్ సింగ్ తన్వార్, సునీల్, శివ, జమీల్ ఉన్నారు. బీఆర్ఎస్ మర్పల్లి మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ మధుకర్, మాజీ ఎంపీపీ లలితా రమేశ్, మండల నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఒకరినొకరికి తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ యాదయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, మాజీ వైస్ ఎంపీపీ అంజ య్య,గౌడ్, నాయకులు నీలి శ్రీకాంత్, రవి, రాజు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ సాధించి నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను అందజేసింది మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అని పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారొద్దీన్ పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని చన్గొ ముల్ గ్రామంలో, దవాఖానలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పేద లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీనయ్, పాండు, యాదవరెడ్డి, వితలయ్య పాల్గొన్నారు. ధారూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పి.శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కేక్ కట్ చేసి ఒకరినొకరికి తినిపించుకున్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్ర మంలో పార్టీ మండల నాయకులు కె.వేణుగోపాల్‌రెడ్డి, గోవింద్‌రా జ్‌గౌడ్, రాములు, సంతోష్‌కుమార్, చంద్రమౌళి,జైపాల్ రెడ్డి, దేవేం దర్ నాయక్, మహేష్‌కుమార్, బాల్ రాజ్‌నాయక్,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

నవాబుపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాణిక్ ప్రభు ఆయలంలో పూజలు, ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్ల పంపిణీ చేసి పార్టీ కార్యాలయంలో కేక్ చేశారు. కార్యక్రమంలో పులు మామిడి గ్రామానికి చెందిన బసిరెడ్డిగారి విష్ణువర్ధన్ రెడ్డిని నవాబుపేట మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్‌రెడ్డి, సలహాదారుడు మందుల విజయ్ కుమమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పురుషోత్తం చారి, శాంతికుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి మాణిక్‌రెడ్డి, ఎస్సీ సెల్ సంతోష్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కద్చర్ల సుధాకర్, సీనియర్ నేతలు జగన్‌రెడ్డి, ఆసిరెడ్డి గారి వెంకట్‌రెడ్డి, పులుమామిడి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాఘువేందర్ సోషల్ మీడియా తల్లారి శేఖర్, నగేశ్, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. చౌడాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్య క్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.


బషీరాబాద్: సంబురాల్లో ప్రమోదినిరెడ్డి


బషీరాబాద్: మొక్కలు నాటుతున్న నాయకులు..


నవాబుపేట: పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న నేతలు


నవాబుపేట: మాణిక్ ప్రభు ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు


పెద్దేముల్‌లో..


కులకచర్ల: చౌడాపూర్ మండల కేంద్రంలో


ధారూరు: కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణి చేసిన నాయకులు


ధారూరులో..


బీఆర్ఎస్ నవాబుపేట మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న బసిరెడ్డి గారి విష్ణువర్ధన్‌రెడ్డి

## పదవీకాలం పొడిగింపుపై హర్షం


పీఏసీఎస్ చైర్మన్‌ను, డైరెక్టర్లను సన్మానిస్తున్న సొసైటీ సీఈవో బక్కారెడ్డి, సిబ్బంది

కులకచర్ల, ఫిబ్రవరి 17 : రైతులకు మరో ఆరు నెలలు సేవ చేసే అవకాశం లభించిందని డీసీసీబీ డైరెక్టర్, కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. మార్కెట్ కమిటీల పదవీకాలం ఆరు నెలలు ప్రభుత్వం పొడించడం పట్ల హర్షం వ్యక్తం చేయగా పీఏసీఎస్ సిబ్బంది చైర్మన్‌తో పాటు డైరెక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ రంగంలో మరింతగా సహకారం అందించి వారి అభివృద్ధికి సహకరించేందుకు ప్రభుత్వం మరో ఆరునెలలు అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుంటామన్నారు. కులకచర్ల పీఏసీఎస్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, సొసైటీ ద్వారా పెద్ద ఎత్తున రుణాలు అందించడంతో పాటు, రుణాల రికవరి కూడా అయ్యేవిదంగా తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పదవీ కాలం పొడిగించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, డైరెక్టర్లు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పూడూరు, ఫిబ్రవరి 17: రైతులు తుంపర సేద్య పరికరాలను ఉపయోగించుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పూడూరు మండల కేంద్రంలో పరిగి నియోజక వర్గంలోని ఆయా మండలాలకు చెందిన రైతులకు టీజీఎంఐపీ పథకం ద్వారా 75శాతం సబ్సిడీపై తుంపర సేద్య పరికరాలను (యూనిట్లను) ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ కె.సత్యయ్యతో కలిసి పంపిణీ చేశారు. ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. అనంతరం మన్నెగూడ, పెద్ద ఉమ్మెంతాల్, అంగడి చిట్టంపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ద్వారా నిర్మించిన గోదాములను, సీసీ రోడ్లను ప్రారంభించారు. మండల పరిధిలో సుమారుగా రూ.3కోట్ల నిధులతో గోదాములు నిర్మించినట్లు తెలిపారు. నీటి సౌకర్యం ఉండి ఎకరం భూమికి పై ఉన్న రైతులు తుంపర సేద్యంకై పైపుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమఅధికారి ఎంఏ. సత్తర్, కడ్మూర్ ఆనందం, మాజీ ఎంపీటీసీ సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి,శకిల్, వెంకట్‌రెడ్డి, పెంటయ్య, అజింపటేల్, నర్సింహ్మరెడ్డి, బి. రవి, చెన్నయ్య, తహసీల్దార్ భరత్ కుమార్, మండల ఉద్యాన శాఖ అధికారిని వైజయంతి తదితరులు ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి


ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్, ఫిబ్రవరి 17 : ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం హాలులో నిర్వహించిన ప్రజావాణికి 98 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటిలో ధరణికి సంబంధించిన భూసమస్యలు , ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మున్సిపల్ బౌండ్రీ సర్వే..

కొడంగల్, ఫిబ్రవరి 17: మున్సిపల్ పరిధిలోని బౌండ్రీ గుర్తింపులో భాగంగా సర్వే ఆఫ్ ఇండియా సోమవారం పట్టణ పరిధిలో మార్కింగ్ పనులు చేపట్టింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మున్సిపల్ నక్షా తయారీలో భాగంగా ల్యాడర్ సర్వే జరగనుందని, ఇందుకు గాను ఆయా ప్రాంతాల్లో మార్కింగ్ చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ల్యాడర్ సర్వే కొనసాగి మున్సిపల్ పరిధిలోని భూములు, ప్లాట్లు వంటి వాటిని గుర్తించి నక్ష ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## పెద్దేముల్ మండలానికి ఏడుగురు నూతన ఉపాధ్యాయులు

పెద్దేముల్, ఫిబ్రవరి 17 : పెద్దేముల్ మండలానికి నూతనంగా ఏడుగురు ఉపాధ్యాయులు వీరంతా 2008 డీఎస్సీకి సంబందించిన వారని, మండలంలో వారికి కేటాయించిన స్థానాల్లో పాఠశాల విధులకు సోమవారం వీరంతా హాజరయ్యారు. వీరిలో అడ్కిచర్ల పాఠశాలకు వీరభద్ర స్వామి, జయరాం తండాకు సులోచన, జయరాం తండా(ఐ)కి విజయ్ కుమార్, నర్సాపూర్ జి. రమేష్ రచ్చకట్ట తండా టి. శివకుమార్, తట్టేపల్లి మంజుల, రుక్మాపూర్ బస్వరాజ్, సందీప్‌లు విధులకు హాజరైనట్లు ఎంఈఓ నర్సింగ్‌రావు తెలిపారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి అండగా పోలీసులు



పరిగి, ఫిబ్రవరి 17: ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కానిస్టేబుల్ కుటుంబానికి పరిగి పోలీసులు అండగా నిలిచారు. పరిగి పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన కానిస్టేబుల్ భానుశంకర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం పరిగి పోలీసుల తరఫున ఎస్ఐ సంతోష్‌కుమార్ కానిస్టేబుల్ భార్య నేత్రావతి, కుమారుడు భద్రీనాథ్‌లకు రూ.55000 అందజేశారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి




కొడంగల్, ఫిబ్రవరి 17: అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని మహిళా సాధికారి బృందం సభ్యురాలు జెండర్‌స్పెషలిస్ట్ వరలక్ష్మి తెలిపారు. సోమవారం మహిళా శిశుసంక్షేమశాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో పది సంవత్సరాల వేడుకలో భాగంగా విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు కబడ్డీ, ఖోఖో తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయిలు పోటీ తత్వం అలవరచుకోవాలన్నారు. కేజీబీవీ పాఠశాల ఎస్‌వో స్రవంతి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, కీడల్లో నైపుణ్యం ప్రదర్శిస్తే ప్రభుత్వ ఉద్యోగాల కోటాలో ఉద్యోగాన్ని కూడా సాధించే ఆస్కారం ఉంటుందనారు. అమ్మాయిలు క్రీడల్లో చురుకుగా పాల్గొనడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. కబడ్డి పోటీల్లో మొదటి స్థానంలో బొంరాస్‌పేట కేజీబీవీ పాఠశాల, ఖోఖోలో మొదటి స్థానంలో కొడంగల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు, మహిళా సాధికారత బృందం సభ్యులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mr.Ananthagari Ramulu**, this notice is hereby given to the general public that my client is the owner of the property being Plot No.18 Part, in Sy.No. 214/^A/1/1 and 214/^A/1/2, admeasuring 161.97 Sq.Yds, Parigi Village, Mandal and Municipality, Vikarabad District, having purchased the same vide Regd. Sale Deed bearing Doc. No. 2401/2023 dated 24.11.2023 from Mr.Nagesh Doreti.

It is informed to the general public that, my client has lost/misplaced the original link title document of the property i.e Regd. Sale Deed bearing Doc. No. 3814/2018 dated 30.08.2018 in favour of Mr.Nagesh Doreti and the same is not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 10 days from the date of publication of this notice with relevant documents in support of their claim.

Date: 17.02.2025

Sd/- **SRIRAM REGANI**
Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court, New Bholguda, Secunderabad, PIN Code # 500003.
**Contact # 9849781090**

**PUBLIC NOTICE**

General public is hereby informed that my client, Somarapu Maruthi, S/o. S.Chandraiah, R/o. Flat No. 301, Kamala's Gayathri Avenue, Dilsukhnagar, Hyderabad has entered into Agreement/s with following persons/owners to purchase agriculture land totally admeasuring Ac. 16-31 gts., situated at Kadthal Village and Mandal, Ranga Reddy District, particulars of which are as follows: 1. Islavat Bujji, W/o. Kasna - Sy.No. 292/E/1, extent Ac. 1-00 gts. & 292/U, Ac. 2-20 gts., totally admeasuring Ac. 3-20 gts. 2. Isnavath Maru, W/o. Lakya - Sy.No. 292/E/I, extent Ac.2-00 gts. 3. Isnavath Gori, W/o. Jemla - Sy.No. 292/A, extent Ac. 4-00 gts. 4. Isnavath Bharathi, W/o. Desya - Sy.No. 292/AA, extent Ac. 2-00 gts. 5. Bathula Srihari, S/o. Prakash Yadav - Sy.No. 292/E/2, extent Ac. 1-20. 6. Isnavath Desya, S/o. Jemla - Sy.No. 292/UU, extent Ac. 3-31 gts. All owners are Residents of Kadthal Village and Mandal, Ranga Reddy District.

My client has agreed to purchase the above said property for valuable sale consideration and paid substantial amounts them towards part of sale consideration and said owners have also handed over their original Pattadar Pass Books in respect of their lands to my client. My client reliably came to know that the above said persons/owners are intending to create third party interest in respect of the above said property ignoring the agreements with my client.

Therefore, the General public is warned not to deal with above said persons i.e., Islavth Bujji & others in respect of the above said property and in spite of this publication. If any person/s, company or any agency deals with them in respect of the said property, they will be doing so at their own risk and any such transaction is not binding on my client.

**Sd/- D.VIJAYENDER RAO, Advocate**
G-2, H.No. 2-2-18/31/B/1, Durgabai Deshmukh Colony, Bagh Amberpet, Hyderabad-13,
**Mobile No. 98489 21224.**